# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 28 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## అట్రాసిటీ కేసుల విచారణలో జాప్యం తగదు




2



## కుట్రలు చేసి ఓడగొట్టినా..

# ప్రజల కోసం నిలబడ్డ

- నా రాజకీయ జీవితంలో ప్రజల కోసమే పనిచేసా..
- ఓడిన తర్వాత కూడా మీ మధ్యనే ఉన్న...
- బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల పనిచేయండి
- స్థానిక సంస్థలలో మన సత్తా చాటుదాం...
- 13 నెలలలోనే కాంగ్రెస్ పైన తీవ్ర వ్యతిరేకత...
- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ఘోర వైఫల్యం
- పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం...

**కోదాడ/అనంతగిరి, జనవరి 27 (నినాదం న్యూస్):** నాపై అసత్య ఆరోపణలు ప్రచారం చేసి కుట్రలతో నన్ను ఓడగొట్టిన ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం నిలబడ్డానని, నియోజకవర్గం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం అనంతగిరి మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఏ కార్యకర్త ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని కేసులకి అస్సలు భయపడాల్సిన అవసరం లేదని అర్ధరాత్రి ఫోన్ చేసిన ఆగమేఘాల మీద అడ్రస్ అడగకుండా మీ ఇంటికి వచ్చి నిలబడతానని మీ సమస్యకు ఎదురు వెళ్ళుతానని ఆయన పేర్కొన్నారు. అధికారం ఉన్నప్పుడు ఉండి అన్ని రకాల పనులు చేయించుకొని అధికారం లేని సమయంలో మిగతా2లో

## యువకుడి

# దారుణహత్య

- బండరాయితో కొట్టి చంపిన దుండగులు
- ఆరునెలల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న యువకుడు
- అర్ధరాత్రి మాటు వేసి హత్యచేసిన దుండగులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28 (నినాదం న్యూస్):** సూర్యాపేట పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. అర్ధరాత్రి మాటు వేసిన దుండగులు యువకుడిని హత్య చేయడంతో ఒక్కసారిగా పేట పట్టణం ఉలిక్కి పడింది. వివరాల్లోకి వెళితే సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డ కు చెందిన వడ్ల కొండ కృష్ణ అలియాస్ మాల బంటి అనే యువకుడు దారుణంగా మిగతా2లో

## నైపుణ్య శిక్షణ..

# యువత భవితకు రక్షణ..

- కల్వకుర్తి పట్టణకేంద్రంలో త్వరలో టాస్క్- స్కిల్ సెంటర్
- ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి



**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, నైపుణ్య శిక్షణ యువత భవితకు రక్షణ సంకల్పంతో పట్టణ కేంద్రంలో త్వరలో టాస్క్ స్కిల్ సెంటర్, ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్టు ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్కిల్ సెంటర్కి సంబంధించి కల్వకుర్తి విద్యావేత్తలు, లెక్చరర్స్ బృందంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... అతి త్వరలో కల్వకుర్తి పట్టణకేంద్రంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంత ప్రతిభ గల యువతకు టాస్క్ ద్వారా నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనే లక్ష్యంగా స్కిల్ సెంటర్ ఏర్పాటుతో ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఐక్యత ఫౌండేషన్ నాని ద్వారా సెంటర్ ఏర్పాటుతో ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. అదే విధంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో స్కిల్ సెన్సస్(నైపుణ్య ఘణన) కార్యక్రమం దీని ద్వారా గ్రామాలలో ఉన్న యువతీ యువకులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి శిక్షణ తరగతులు, గ్రామీణప్రాంత మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు, గ్రామాల్లో ఉన్న నిరక్షరాస్య యువత కోసం ఉపాధి అవకాశాల కల్పన చేస్తామన్నారు. వచ్చే మిగతా2లో



## యువకుడి దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి..)

హత్య గావింపబడ్డాడు. అర్ధరాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన మృతుడు తెల్లవారుజామున జనగాం రోడ్డు నుండి పిల్లలమర్రి గ్రామానికి వెళ్లే మూసి కాలువ వద్ద శవమై కనిపించడంతో మృతుడి భార్య రోదనలు మిన్నంటాయి. దుండగులు మృతుడిని బండరాయితో తలపై మోది కిరాతకంగా హత్య చేశారు. అంతకుముందు పలు హత్య కేసులలో మృతుడు నిందితుడిగా ఉండడంతో పరువు హత్య లేదా పాత కక్షలతో మృతుడిని హత మార్చారా అనేది స్పష్టం కావలసి ఉన్నది. డి.ఎస్.పి రవికుమార్ సోమవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మీడియాతో మాట్లాడుతూ పలు అనుమానితులను కస్టడీలోకి తీసుకున్నామని విచారణ అనంతరం కేసు వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. త్వరలోనే కేసును చేదిస్తామని అన్నారు.

## అట్రాసిటీ కేసుల విచారణలో జాప్యం తగదు

- కమిటీ తీరుపై మండిపడ్డ మల్కాజిగిరి దళిత సంఘాల నాయకులు
- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి27,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఆర్‌డిఓ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో షెడ్యూల్డ్ కులాలవారు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల పై సమీక్ష నిర్వహించారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని షెడ్యూల్డ్ కులాల వారికి జరిగిన అన్యాయాలను ప్రశ్నిస్తూ పెట్టిన కేసులు పురోగతిలో జాప్యం జరుగుతుందని ఆర్ డి ఓ ను కుల సంఘాలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రశ్నిచారు. నేరెడ్ మెట్ డివిజన్ కు చెందిన అల్వాల్ మాజీ కౌన్సిలర్ కరంచంద్ పై జరిగిన దాడి కేసులో ఆధారాలు లేవని పోలీసులు కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేయగా, ఆర్ డి ఓ కేసును సివిల్ కోర్టుకు కేసును ప్రతిపాదించి, కమిషన్ ద్వారా అందవలసిన సహకారాన్ని అందిస్తామని అన్నారు. అదే విధంగా గత పది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న మరో దళిత మహిళ నిర్మల కు జరిగిన అన్యాయం పై ఆర్డిఓ వేసిన కమిటీ మీద దళిత సంఘాల నాయకులు మండి పడ్డారు. ఎన్నికల సమయంలో జరిగిన మరో సంఘటనలో రాజకీయ కక్షతో నలుగురు అమాయకుల పై పెట్టిన తప్పుడు కేసులో పోలీసులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి అత్యుత్సాహంతో అట్రాసిటీ కేసును నమోదు చేసి, సరైన విచారణ లేకుండానే రెండు రోజుల్లోనే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోనే రిమాండు కు తరలించగా న్యాయస్థానం తప్పుడు కేసుగా భావించి బెయిలు మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా ఎస్సి, ఎస్టి అట్రాసిటీ పెట్టిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని అందించడంలో జాప్యం జరగకుండా చూడాలని, రిజిస్టర్ అయిన ప్రతి అట్రాసిటీ నమోదయిన ప్రతి కేసు వివరాలను విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీకి తెలియజేయాలని, కమిటీ ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని, దళితులకు కుల ధ్రువీకరణ పత్రాలు జాప్యం లేకుండా అందించాలని, ఆరవ మాలలకు కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడంతో సరైన విధానాన్ని అనుసరించి త్వరితగతిన కాస్ట్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, అర్ డి ఓ ను దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటేష్, అశోక్, రాములు స్థానిక కుల సంఘాల నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, రావుల అంజయ్య, కరంచంద్, జగదీష్ గౌడ్ గంగాధరి కృష్ణ, గణేష్, శ్రీనివాస్, పరమేశ్, శోభన్, శరణ్ గిరి, నరేష్, నరసింహ, నర్సింగ్ రావు, రమేష్, సతీష్ ,దేవేందర్ అజిత్ సాయి , పద్మిని, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రలు చేసి ఓడగొట్టినా..
# ప్రజల కోసం నిలబడ్డ





(మొదటిపేజీ తరువాయి..)

పార్టీలు మారిన వారిని మర్చిపోనని, నాకు కష్టకాలంలో అండగా ఉన్న మీ అందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన కార్యకర్తలను ఉద్దేశిస్తు అన్నారు. 2004వ సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయ అరంగేట్రం చేశానని నాటి నుండి నేటి వరకు 20 సంవత్సరాల లో కేవలం ఐదు సంవత్సరాల మాత్రమే అధికారంలో ఉన్నాను మిగిలిన సంవత్సరాలు ప్రతిపక్షంలోనే ఉంటూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉన్నానన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల మనిషి మీ బొల్లం గానే ఉంటానన్నారు. నియోజకవర్గ రాజకీయ కురవృద్ధుడని చెప్పుకునే ఓ వ్యక్తి తన స్వార్థం కోసం, తన రాజకీయం కోసం తాను నమ్మిన పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలోకి మారాడని అటువంటి వ్యక్తులను ప్రజలు నమ్మవద్దన్నారు. ఇక భవిష్యత్తులో వారి రాజకీయ జీవితం కనుమరుగయ్యే రోజులు దగ్గరపడ్డాయన్నారు. అదే కురవృద్ధుడు అనంతగిరి మండలంలో తన తమ్ముడి సర్పంచుగా నిలబడ్డప్పుడు నా వద్దకు వచ్చి మీరు ప్రచారంకు రాకపోతే ఓడిపోతాడని బతిమిలాడి చివరి క్షణంలో తాను ప్రచారం చేయడంతోనే గెలిచాడని , తన అవసరమైతే బతిమిలాడతాడని, తన అవసరం తీరితే లెక్కచేయకుండా రాజకీయాంగ నమ్మిన వారిని మోసం చేస్తారని గుర్తు చేశారు. ఇదే మండలానికి చెందిన మరో వ్యక్తి కాంగ్రెస్ పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా నిలబడి అక్రమంగా సంపాదించిన డబ్బులతో గెలవాలని చూసిన ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు.కానీ టిఆర్ఎస్ పార్టీ తరఫున జడ్పిటిసి గా గెలిచిన అభ్యర్థి కనీసం ప్రజలకు తెలియకపోయినా పార్టీని, నన్ను చూసి గెలిపించారని ఆ విశ్వాసం కూడా లేకుండా తన స్వార్థం కోసం పార్టీ మారాడని అటువంటి వ్యక్తులను మండల ప్రజలు నమ్మవద్దన్నారు. గడిచిన 13 నెలలుగా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని కేవలం శిలాఫలకాలు మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తుందని గ్రామసభలలో ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతున్నారని గుర్తు చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి గెలిచే అవకాశం లేదని తిరిగి మరల బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని స్థానిక సంస్థలలో మన సత్తా చాటి మన పార్టీ అధినేత కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల బలమెంటో చూపిద్దామని కార్యకర్తలకు నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గులోత్ శ్రీనివాస్ నాయక్, పార్టీ నాయకులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్,పూర్ణచందర్, అఫ్జల్, బిక్షం, మట్టపల్లి సైదులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, సింగల్ విండర్ డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ..
## యువత భవితకు రక్షణ..



(మొదటిపేజీ తరువాయి..)

15 సంవత్సరాలల్లో కల్వకుర్తి యువత భవిష్యత్ మార్పే లక్ష్యంగా ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, లెక్చరర్స్ మాట్లాడుతూ...కల్వకుర్తిలో స్కిల్ సెంటర్ ఏర్పాటు నియోజకవర్గ మారు మూల ప్రాంత యువత భవిష్యత్ ఒక వరమని అన్నారు. అందుకు కృషి చేస్తూ విద్యావేత్తలు సలహాలు సూచనలు తీసుకుంటూ స్కిల్ సెంటర్, ఐక్యత స్కిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రాఘవేందర్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు కల్వకుర్తి విద్యావేత్తలు, లెక్చరర్స్, పాత్రికేయుల, స్థానిక యువకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణను కలిసిన చేవెళ్ల మండల అధ్యక్షుడు అనంతరెడ్డి



**చేవెళ్ల జనవరి 27(నినాదం న్యూస్):** అనేక ప్రజా సామాజిక, ఉద్యమాలు నడిపి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి మందకృష్ణ మాదిగ అని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంతో మందకృష్ణ మాదిగ,శాబ్దాల పాటు సంఘ – సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసి దళిత సామాజికవర్గ సమస్యలను తన భుజాన వేసుకొని, వారి గుర్తింపు కొరకు కృషి చేసిన మంద కృష్ణ మాదిగ! పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల, మొయినాబాద్ మండల బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లైన్స్ క్లబ్ వైస్ చైర్మన్
# చిదుర సురేష్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జనవరి 27(నినాదం న్యూస్) :** వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు, ఇండియన్ రెడ్ క్రాస్ , రేకుర్తి కంటి దావఖానా ఉపాధ్యక్షులు పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదుర సురేష్ పుట్టినరోజు రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ మంకమ్మతోట వారిచే గిద్దె పెరుమాండ్ల దేవాలయం లోని గోశాల యందు పశు గ్రాసమును అందచేయడం జరిగింది. లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ లయన్స్ క్లబ్ అఫ్ రామగుండం వారిచే ఊటూరు గ్రామము నందు ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేసి 35 మందిని ఉచిత కేటరక్ట్ సర్జరీకై రేకుర్తి కంటి దావఖనకు పంపడము జరిగింది. లయన్ పెద్ది విద్యాసాగర్ మంగళ్య షాపింగ్ మాల్ అధినేత తోడుపునూరి కార్తీక్ ప్రోత్సాహముతో 30 మంది రక్తదానము ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి దానం చేయడము జరిగింది. సేవకేంద్రము డైరెక్టర్స్ అయినా రామిడి శ్రీధర్, లయన్ వేణుగోపాల్, లయన్ తిరుమలేష్ కూడా రక్తదానము చేసారు.అలాగే లయన్ అలాగందుల మునిందర్ నాయ్యకత్వములో 100 మందికి చీరలు పంపిణి చేసిన పిదప లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 17 మంది ఎయిడ్స్ పిల్లలకు 17 కిట్స్ న్యూట్రిషయిన్ ఫుడ్ పాకెట్స్ అందచేయడము జరిగింది. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యములో స్థానిక సివిల్ హాస్పిటల్ నందు అన్నప్రాసద వితరణ చేయడము జరిగింది. ఈ కార్యక్రమాలలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ చిదుర సురేష్, పెద్ది విద్యాసాగర్, లయన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి లయన్ కొండ రాంబాబు లయన్ మ్యాడం శివకాంత్ లయన్ గుడిసే రాజేంద్రప్రసాద్ లయన్ కంభం ప్రసాద్ లయన్ బట్టు వినోద్ లయన్ మెతుకు చైతన్య డాక్టర్ ఏంఎల్ఎన్ రెడ్డి లయన్ సంతోష్ లయన్ పవన్ కుమార్ లయన్ కమటాల రామ్మోహన్, లయన్ కేశవరెడ్డి, లయన్ శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు. లయన్ అంబటి రవీందర్ రాజు, లయన్ పాత శేఖర్, లయన్ లక్ష్మయ్య , లయన్ జిల్లా అంజయ్య, జిల్లా కృష్ణమోర్తి పాల్గొన్నారు.

## పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న
# డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, జనవరి27( నినాదం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ 15వ డివిజన్ కొత్తగూడెం కు చెందిన యాదవ సంఘం నాయకులు పల్లెబోయిన పుల్లారావు –సుజాత గార్ల కూతురు చి. కుసుమాంజలి పుష్పాలంకరణ సందర్భంగా జరిగిన వేడుకలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పుష్పాక్షితలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో హాజరైన పలువురు యాదవ సంఘం నాయకులు, యాదవులు జరిగిన చర్చలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు చట్టసభలలో గాని, జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సముచిత స్థానం కల్పించే వరకు, గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కారం కొరకు గతంలో జరిగినట్లుగా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యాదవులు ఐక్యతతో సమస్యల కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకటనరసయ్య పల్లెబోయిన రామ సంగం, రాములమ్మ,యరగొర్ల హనుమంతరావు, మొరిమేకల కోటయ్య,చేతుల నాగేశ్వరరావు మేకల నాగేశ్వరావు, మలీదు వెంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య,చిర్ర శంకర్, తుప్పటి రవి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, బొల్లు సైదులు, పొదిలి సతీష్ దుబాకుల వెంకటేశ్వర్లు, బండారి ప్రభాకర్, సత్తి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు

## న్యాయమైన హక్కులకు అడ్డొస్తే చావు దప్పు కొడతాం
# స్వాగతిస్తే లగ్గం దప్పు కొడతాం

**- కళా మండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభు**

**జమ్మికుంట, జనవరి 27 (నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 7 న ఎస్సీ వర్గీకరణ సాధన కై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల మహా కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళా మండలి అధ్యక్షురాలిగా నక్క జ్యోతిని రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ ఇన్చార్జి రామంచ భరత్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఅదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షురాలుగా భాగ్యలక్ష్మి డప్పు రాధ, దేవునూరి సమ్మక్క కాసర్ల సంధ్య శైలజసహాయ కార్యదర్శులుగా కళ ,కమల పూలమ్మ, సమ్మక్క, రాజేశ్వరి, సభ్యురాలుగా వజ్రమ్మ, సుగుణ, పావని, స్వరూప, లలిత, పల్లెరమ మంజుల కొంకటి రమక్కను ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ( ప్రభు) మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేయగా ఆగస్టు 1 న సుప్రీం కోర్టు 7 జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని వర్గీకరణ చేయడం ద్వారా వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం 59 కులాలకు సమన్యాయం జరుగుతుందని తీర్పు ఇవ్వడంతో సంపన్న మాలలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారి కుట్రలను ఈ ప్రపంచానికి డప్పు , పాట ద్వారా తెలియచేయాలని ఉద్దేశంతో మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారని 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేశానని, 30 రోజులు కవులు, కళాకారులు, డప్పు కళాకారులు, గాయకుల పాత్ర కీలకమని తెలిపారని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు రాగానే దేశంలో నే మొదటగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తెలిపి ఇప్పుడు మాలలకు తలొగ్గి జాప్యం చేస్తున్నారని తెలిపారు.



ఫిబ్రవరి 7 లోపే ఎస్సీ వర్గీకరణ పై రేవంత్ రెడ్డి సర్కార్ స్పష్టత తెలియజేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కు అడ్డు పడ్డ వాళ్లకు చావు డప్పు, స్వాగతించే వారికి లగ్గం డప్పు కొడతామని తెలియజేశారు అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి మహిళ డప్పు కళా నాయకులతో సమావేశమై ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు ఈ కళా నాయకురాల్ల తో పురుషుల డప్పు కళాకారులకు దీటుగా ఫిబ్రవరి 7 న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై లక్ష డప్పులు వేల గొంతులు మహా కళా ప్రదర్శనలకు వేలాది మంది మహిళా డప్పు కళాకారులచే ప్రత్యేక డప్పు, దరువు ఆకర్షణీయంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కళామండలి ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీణవంక మండలం కళా మండలి అధ్యక్షులు అంబాల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై పోరాడడానికి ఏర్పడిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను కమిషనర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ గారు, కమిషనర్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ప్రిన్సిపాల్ లకు అధ్యాపకులకు, ప్రొఫెసర్లకు, ఇతర స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ న్యాయపరమైన హక్కులను సాధించడం, ప్రమోషన్లో వారి వాటా వారికి దక్కేటట్టు చూడడం, రోస్టర్ సిస్టన్ని సరైన పద్ధతిలో అమలుపరచడం కొంతమంది అధ్యాపకులపై విచక్షణ రహితంగా సస్పెండ్ చేయడం మెమోలు జారీ చేయడం వంటి అంశాలపై వారితో మాట్లాడడం జరిగింది. అన్ని రకాల సహాయ సహకారాలు మీకు ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించే పేద పిల్లలకు మీ సొంత బిడ్డల లాగా భావించాలని



కృష్ణ ఆదిత్య ఐఏఎస్ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శేఖర్, డాక్టర్ శంకర్ నాయక్, హిమబిందు, రవీందర్ నాయక్, సురేష్ నాయక్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ తాండలో సీసీ రోడ్డు ప్రారంభించిన
# మాజీ ఎంపీపీ.. కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు**

**- 5 లక్షల రూపాయల నిధులు మంజూరు**

**మహేశ్వరం, జనవరి 27 (నినాదం న్యూస్) :** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లోని 5వ.వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎస్,డీ.ఎఫ్ నిధుల తో 5 లక్షల రూపాయలు మంజూరు కావడం తో వాటర్ ట్యాంక్ నుంచి నారాయణ ఇంటి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ రాథోడ్ స్థానిక మాజీ ఎంపీపీ అనిత విజయ్.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినోద.ఏ.ఈ అభిషేక్.పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యలతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చినట్టు వంటి హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి గారికి మేడిగడ్డ తాండ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్.మాజీ



ఎంపీటీసీ పరమేశ్వర్.డిల్లర్ కృష్ణ.రాంజ్య నాయక్.నాయకులు మల్లేష్.మల్ల.కిషన్. హరిలాల్.రఘు. కళ్యాణ్.సిద్దు.నరేష్.రవీందర్.శ్యామ్ సింగ్.లాలు.మురళి. మాల్యా తదితరులు పాల్గొన్నారు

# అమెరికాలో అక్రమ వలసదారుల వేట

## గురుద్వారాల్లోనూ భారీగా తనిఖీలు
## ట్రంప్ నిర్ణయంపై సిక్కుల ఆందోళన




**వాషింగ్టన్,జనవరి27(నినాదం న్యూస్):**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. అమెరికాలో అక్రమంగా ఉన్న వారిని బలవంతంగా అమెరికా నుంచి బహిష్కరిస్తున్నారు. తాజాగా ట్రంప్ ఆదేశాలతో అమెరికా హెూంల్యాండ్ సెక్యూరిటీ విభాగం అధికారులు న్యూయార్క్, న్యూజెర్సీలోని గురుద్వారాలలో అక్రమ వలసదారుల్ని వేటాడుతున్నారు. అయితే, ఈ చర్యల్ని అనేక సిక్కు సంస్థలు విమర్శిస్తున్నాయి. ఇది తమ మతపరమైన స్థలాల పవిత్రతకు ముప్పుగా భావిస్తున్నారు. ఈ ప్రాంతాల్లోని గురుద్వారాలను సిక్కు వేర్పాటువాదులు, పత్రాలు లేని వలసదారులు సమావేశ స్థలాలుగా ఉపయోగించుకుంటున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొద్దిసేపటికే వలసదారులపై చర్యలు మొదలయ్యాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఎఆఇ) మరియు కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) అమలుపై బిడెన్ పరిపాలన మార్గదర్శకాలను రద్దు చేస్తూ, హెూంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాత్కాలిక కార్యదర్శి బెంజమిన్ హాఫ్‌మన్ ఒక ఆదేశాన్ని జారీ చేశారు. బైడెన్ హయాంలో గురుద్వారాల వంటి ప్రార్థనా స్థలాల్లో, సున్నితమైన ప్రాంతాల్లో ఇలాంటి చర్యల్ని పరిమితం చేసింది. ఇప్పుడు ట్రంప్ అధికారంలోకి రావడంతో గురుద్వారాలను కూడా అధికారులు వదిలిపెట్టకుండా తనిఖీ చేస్తున్నారు. ఈ చర్యలు ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడానికి, యూఎస్‌లోకి అక్రమంగా ప్రవేశించిన హత్యలు, రేపిస్టులను పట్టుకోవడానికి అవకాశం ఇస్తుందని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. అరెస్టులను నివారించడానికి నేరస్తులు ఇకపై అమెరికాలోని పాఠశాలలు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో దాక్కోలేరని చెప్పింది. ఈ పరిణామాలపై సిక్కు అమెరికన్ లీగల్ డిఫెన్స్ అండ్ ఎడ్యుకేషన్ విధాన మార్పుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ చర్యలతో గురుద్వారాలను తనిఖీ చేయడంపై తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. గురుద్వారాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా, సమాజానికి సాయం చేస్తన్నాయని చెప్పారు.

## మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం



**కోదాడ/అనంతగిరి జనవరి 27 (నినాదం న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ ఎంఆర్పిఎస్ నాయకులు అన్నారు. సోమవారం గ్రామంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... దశాబ్దాలం పాటు ఆయన చేసిన సామాజిక ఉద్యమాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. కృష్ణ మాదిగ మాదిగ ఉప కులాలకు విద్య ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకుని ఎస్సి ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించారన్నారు. మాదిగ దండోరా ఉద్యమంతో కృష్ణమాదిగ అనిత కాలంలో మాదిగల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు అని, మాదిగ దండోరా ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపింప చేశారని అన్నారు. ఆయన సాధ్యంలో ఏబిసిడి వర్గీకరణకై పోరాడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమపంగు నాగేశ్వరరావు ,బండ్ల శ్రీను, సోమపంగు మోహన్ రావు, సోమపంగు సహదేవ, సోమపంగు జమీస్, సోమపొంగు చిన్న వీరయ్య, ఇజ్రాయిల్, శ్రవణ్, సుందర్ రావు, సందీప్, రమేష్, మోసయ్య, చార్లెస్, మధు ,బాబు అన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి: అలుగు బెల్లి నర్సిరెడ్డి




**సూర్యాపేట ప్రతి నిధి జనవరి 28 ( నినాదం న్యూస్):** ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని శాసన సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టిఎస్ యుటిఎఫ్ సూర్యాపేట కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సోమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సంపాదిత సెలవులు, జిపిఎఫ్ రుణాలు ,మెడికల్ రీఇంబర్స్ మెంట్, పెన్షన్ బకాయిలను క్లియర్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలను తక్షణమే అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కన్వీనర్ యాకయ్య, ఉపాధ్యక్షులు అరుణ భారతి, కోశాధికారి వెంకటయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## గ్రామ యూత్ అధ్యక్షుడిగా వెంకటేష్



**కోదాడ/అనంతగిరి జనవరి 27 (నినాదం న్యూస్):**
అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా మల్లెపల్లి వెంకటేశ్ ను నియమించారు. అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో సోమవారం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వెంకటేశును అమీనాబాద్ గ్రామ యూత్ అధ్యక్షుడిగా నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి తెలిపారు. అనంతరం వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అభినందనలు తెలిపి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామినేని పూర్ణచంద్రరావు, చిత్తలూరి సుధాకర్,కానుకుర్తి రామయ్య ,కానుకూర్తు రామారావు, మీసాల బిక్షం, నలమాల గురవయ్య యాదవ్ ఉన్నారు.

## ప్రజావాణికి 93 దరఖాస్తులు



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 28 ( నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి .రాంబాబు, డిఆర్డి వో అప్పారావు ,సిపిఓ కిషన్, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిటీడీవో శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**పెద్దపల్లి, జనవరి 27(నినాదం న్యూస్):**
విద్యుత్ స్తంభాలకు అనుకొని ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఉదయం 09:30 నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని సోమవారం ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ నెంబర్ 172 పరిధిలోగల ఓదెల యాదవ్ కాంప్లెక్స్ మరియు జెండా చౌరస్తా ఏరియా ట్రాన్స్ఫర్ నెంబర్ 2 పరిధిలో గల పోలీస్ స్టేషన్ మరియు మార్కెట్ ఏరియాలో విద్యుత్ సరఫరాను నిలిపివేయబడునని కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ అదనపు సహాయక డివిజనల్ ఇంజనీర్ డి.రాజ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణా తరగతులను ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య



**8 ఇంక్లైన్ కాలనీ, జనవరి 27, నినాదం న్యూస్.:**
సింగరేణి సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్టర్నల్ మేనేజ్మెంట్ ట్రైనీ ఇంఎం, సిస్టమ్స్, ఐటి ప్రోగ్రామర్ మరియు ఐఇ విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ శిక్షణలో 34 మందిలో ఇఎం ట్రైనీలు 23 మంది, 7 గురు ఐటి ప్రోగ్రామర్, ఐఇ 6 గురు మంది ట్రైనీ లు పాల్గొన్నారు. వీరికి రెండు వారాల పాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కొత్త తరం ఉద్యోగాలు మరియు అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని పోటీ ప్రపంచంలో ప్రతిభ, సామర్థ్యం, పని సంస్కృతలను పెంచుకుంటూ ముందుకు సాగాలని నిరంతరం నేర్చుకుంటూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం ఐఇ కార్పొరేట్ వెంకయ్య, డిజిఎం నిమ్ ఎస్డీఎం హుస్సైనీ, డిజిఎం సిమ్టార్స్ జీవీఎన్ విజయ్ కుమార్ మరియు మేనేజ్మెంట్ ట్రైని శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి...



**మంథని జనవరి 27( నినాదం న్యూస్):**
ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని వంశీ పై ముత్తారం పోలీస్ స్టేషన్ లో సోమవారం కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్సై గోపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మంథని సమ్మక్క తన తల్లి మంథని రాజక్క తో కలిసి ఖమ్మంపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. సమ్మక్కకు వరుసకు తమ్ముడైన మంథని వంశీ అనే యువకుడు ఆదివారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో సమ్మక్క ఇంటికి వెళ్లి మద్యం తాగి మద్యం మత్తులో సమ్మక్క రాజక్కలను కర్రతో కొట్టి గాయాల పాలు చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గుల్లెయిన్ బారే సిండ్రోమ్‌తో తొలిమరణం

**-101కు చేరిన పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య**

**-16 మంది రోగుల పరిస్థితి విషమం**




**ముంబ్కై,జనవరి27(నినాదం న్యూస్):**గుల్లెయిన్ బారే సిండ్రోమ్‌తో మహారాష్ట్రలో తొలి మరణం నమోద్కైనట్లుగా తెలుస్తున్నది. సోలాపూర్‌లో ఓ వ్యక్తి మరణించగా.. మరణానికి జీబీఎస్ కారణంగా మరణించినట్లుగా ఆరోగ్యశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో సిండ్రోమ్ బారినపడుతున్న రోగుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉన్నది. పుణేలోనే వంద మందికిపైగా రోగులున్నారు. మృతుడిని సోలాపూర్ నివాసిగా గుర్తించారు. సదరు వ్యక్తి కొద్దిరోజుల కిందట పుణేకు వచ్చాడని.. ఆ సమయంలోనే సిండ్రోమ్ సోకినట్లుగా భావిస్తున్నారు. ఇమ్యునోలాజికల్ నరాల వ్యాధి గుల్లెయిన్ బారే సిండ్రోమ్ వ్యాప్తి పుణేలో ఎక్కువగా కనిపిస్తున్నది. ఆదివారం నాటికి సంఖ్య వందకుపైగా దాటింది. పుణేలో జీబీఎస్ సోకిన వారి సంఖ్య 101కి పెరిగింది. ఇందులో 68 మంది పురుషులు, మరో 33 మంది మహిళలు ఉన్నారు. ఇందులో 16 మంది రోగుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నారు. పుణే మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన రాపిడ్ రెస్పాన్స్ టీం, ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ముఖ్యంగా పూణేలోని సింఘాడ్ రోడ్డులో గరిష్ట సంఖ్యలో రోగులను గుర్తించారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిఘా వేశారు. ఇప్పటివరకు, రాష్ట్రంలో 25,578 ఇళ్లను సర్వే చేశారు. ఇందులో 15,761 ఇండ్లు పుణే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. మరో 3,719 నివాసాలు చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. 6,098 ఇండ్లు రూరల్ ప్రాంతానికి వస్తాయి. గుల్లెయిన్ బారే సిండ్రోమ్.. జీబీఎస్ అనేది రోగనిరోధక నాడీ వ్యాధి. వ్యాధి సోకితే చేతులు, కాళు అకస్మాత్తుగా తిమ్మిరి వస్తాయి. కండరాలు బలహీనంగా మారుతాయి. వ్యాధి లక్షణాల్లో బలహీనత.. విరేచనాలు ఉంటాయి. సాధారణంగా జీబీఎస్ సమస్య బాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని కూడా బలహీనంగా మారుస్తుంది. పిల్లలు, యువత ఎక్కువగా ఈ వ్యాధి బానిపడుతున్నారు. వ్యాధి బారినపడ్డ వారంతా కోలుకుంటుండడం విశేషం. తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటినే తాగాలని ప్రభుత్వం ప్రజలకు సూచించింది. ఆహారం సైతం శుభ్రంగా ఉంచుకోవాలని.. కూరగాయాలను శుభ్రంగా కడుక్కోవాలని.. బాగా ఉడికించి తినాలని వైద్యశాఖ అధికారులు సూచించారు.


# బీజేపీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే మధ్య రాజుకుంటున్న విభేదాలు

**ఒకరి కార్యాలయంపై మరొకరు దాడి**

**డెహ్రాడూన్,జనవరి27(నినాదం న్యూస్):**బీజేపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే మధ్య నెలకొన్న విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఒకరి కార్యాలయంపై మరొకరు రాళ్లు రువ్వడంతోపాటు కాల్పులు జరుపుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఈ సంఘటన జరిగింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆదివారం తుపాకులు చేతపట్టి తన అనుచరులతో కలిసి ఖాన్‌పూర్ స్వతంత్ర ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కున్వర్, ఆయన అనుచరులు అక్కడ హంగామా చేశారు. ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కార్యాలయంపై కాల్పులు జరుపడంతోపాటు రాళ్లు రువ్వి దుర్భాషలాడారు. కాగా, ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ కూడా ధీటుగా స్పందించారు. తన అనుచరులతో కలిసి కున్వర్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ రాళ్లు రువ్వడంతోపాటు పిస్టల్‌తో కాల్పులు జరిపి దూషించారు. ఇంతలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదులు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. మరోవైపు ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ శనివారం రాత్రి లంఢౌరాలోని తన భవనంపై దాడి చేశాడని, తనను దుర్భాషలాడినట్లు బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్ ఆరోపించారు. దీనిపై స్పందించిన తనను పోలీసులు అరెస్ట్ చేశారని, ఇది అన్యాయమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా తాను పోరాడతానని అన్నారు. కాగా, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కున్వర్ ప్రణవ్ సింగ్ ఛాంపియన్, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ మధ్య చాలా కాలంగా విరోధం నెలకొన్నది. దీంతో ఒకరిపై మరొకరు ఆరోపించుకోవడంతోపాటు సోషల్ మీడియాలో విమర్శించుకోవడం ఈ ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వారిద్దరి వద్ద ఉన్న పిస్టల్స్ ల్కైసెన్స్ రద్దు కోసం జిల్లా మేజిస్ట్రేట్‌కు సిఫార్సు చేస్తామని పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు. మరోవైపు వీరి మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ఢిల్లీలో వేడెక్కిన రాజకీయాలు

**-రెండు మేనిఫెస్టోను విడుదల చేసిన ఆమ్ఆద్మీ పార్టీ**




**ముంబ్కై, జనవరి 27(నినాదం న్యూస్):**ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. అసెంబ్లీ ఎన్నికలకు మరో తొమ్మిది రోజులే సమయం ఉండటంతో అధికార, విపక్ష పార్టీల నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక అధికార ఆమ్ ఆద్మీ పార్టీ రెండో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇప్పటికే మధ్యతరగతి ప్రజల కోసం ఆప్ మేనిఫెస్టో విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా 15 గ్యారెంటీలతో ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కొత్త మేనిఫెస్టో రిలీజ్ చేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో సంక్షేమ పథకాలు, ఉపాధి కల్పన, ప్రజాసేవల్లో మెరుగుదల వంటి 15 కీలక వాగ్దానాలు చేశారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని వెల్లడిరచారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్? సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. మెట్రో ఛార్జీల్లో 50శాతం రాయితీ ఇస్తామని హామీ ఇచ్చారు. 15 పోల్ గ్యారెంటీలు ఇవే.. ఉపాధి హామీ.. ప్రతి మహిళకు రూ.2,100.. నేరుగా బ్యాంకు ఖాతాకే నగదు జమ. సంజీవని యోజన పథకం కింద 60 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స (ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్స), 24 గంటల నీటి సరఫరా, యూరప్ తరహాలో రోడ్లు, యమునా నదిని శుభ్రం చేస్తాం, డాక్టర్ అంబేద్కర్ స్కాలర్‌షిప్ పథకం, విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఢల్లీ మెట్రోలో 50 శాతం రాయితీ అర్చకులు, గ్రంథులకు ఒక్కొక్కరికి రూ.18వేలు, కౌలుదారులకు ఉచిత విద్యుత్, నీరు మురుగునీటి వ్యవస్థలను మెరుగుపరచటం, రేషన్ కార్డుల మంజూరు, ఆటో, టాక్సీ, ఇ-రిక్షా డ్రైవర్లకు జీవిత బీమా, వారి కుమార్తె వివాహానికి రూ. 1 లక్ష సాయం, పిల్లలకు ఉచిత కోచింగ్, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అరవింద్ కేజ్రీవాల్ ఏడు డిమాండ్లు లేవనెత్తారు. ‘విద్యా బడ్జెట్‌ను రెండు నుంచి పది శాతానికి పెంచాలి, ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఉన్నత విద్యకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. ఆరోగ్య బడ్జెట్‌ను పది శాతానికి పెంచాలి, ఆరోగ్య బీమాపై పన్ను తొలగించాలి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర వస్తువులపై జీఎస్టీని తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి.

## అధ్యక్షుడికి..ఘన సన్మానం



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 27, (నినాదం న్యూస్):** నస్పూర్ లోడింగ్, అన్లోడింగ్ టర్పాలిన్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డిని సోమవారం హమాలి వర్కర్స్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలి వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఐఎన్ టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ జడ్పీటీసీ సోమయ్య పరామర్శ



**మంగపేట, జనవరి 27 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని నడిగూడెం గ్రామానికి చెందిన చౌలం నర్సింహారావు ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు, మంగపేట మాజీ జడ్పీటీసీ, కమలాపురం మాజీ సర్పంచ్ గుమ్మడి సోమయ్య సోమవారం ఉదయం నడిగూడెంలో చౌలం నర్సింహారావు మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను, మృతుడి సోదరుడు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లును పరామర్శించి సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అనంతరం చౌలం నర్సింహారావు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు



**చేవెళ్ల జనవరి27(నినాదం న్యూస్):-**చేవెళ్లలోని శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని యొక్క కుమారుడు అవుసుల ప్రేమ్ కుమార్ చారి తన పుట్టినరోజు సందర్భంగా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం తన వంతు కృషి గా చేవెళ్ల పట్టణం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజనం తినే ప్లేట్ లను, గ్లాస్ లను అందించారు. ప్రస్తుతం సమాజం లో విద్యా ఉంటేనే ఏదైనా సాధ్యం అవుతుందని కావున ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు. తన వంతు కృషి గా ఈ మంచి పని చేయడానికి సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజ్యాంగ పరిరక్షణకు తామంతా పోరాడుతున్నాం

- రాహుల్ వెన్నంటి నడుస్తున్నాం
- ఇండోర్ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డి

**ఇండోర్:** రాజ్యాంగ పరిరక్షణకు తామంతా రాహుల్ గాంధీ వెన్నంటి పోరాడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఒక యుద్ధమని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇండోర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఈ పరిణామాన్ని గ్రహించే పోరాడుతున్నారని చెప్పారు. గజనీ మహమ్మద్ హిందుస్థాన్‌ను దోచుకునేందుకు యత్నించినట్లు మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ పేరుతో కొనసాగుతున్న బ్రిటీష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ పోరాడుతున్నారని చెప్పారు. ఇది గాంధీ పరివార్, గాడ్సే పరివార్ ల మధ్య సాగుతున్న యుద్ధమని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షిస్తుందని, రిజర్వేషన్లు కాపాడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మధ్య ప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీకి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ, అమిత్ షా రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో బీజేపీ 400 సీట్లు అడిగిందని, అబ్ కీ బార్ చార్ సౌ పార్ అనే నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. ప్రజలు వాళ్ల కుట్రలను గ్రహించే 240 సీట్లకు పరిమితం చేశారని సీఎం రేవంత్ చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ బీజేపీ విధానమని పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డ నాటి నుంచి బీజేపీ నేతలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. 2025 వాళ్లకు కీలకంగా మారిందని అన్నారు. బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకే తాము జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలోనూ రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయమని చెప్పారని, దానికి కట్టుబడే కాంగ్రెస్ పార్టీ పోరాటాలు సాగిస్తోందని అన్నారు. బీజేపీకి అంబేద్కర్ పేరు అన్నా.. రాజ్యాంగం, రిజర్వేషన్లు అన్నా నవ్వులాటగా మారాయని అన్నారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుంది

## మోదీ సర్కార్‌కు వ్యాపారులే ముఖ్యం - జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో రాహుల్



**ఇండోర్:** కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని, వారికి అండగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలో ఉన్న తెలంగాణలో కులగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. రిజర్వేషన్లలో ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు, ఓబీసీలకు న్యాయం జరిగేలా పోరాడుతామని అన్నారు. సోమవారం ఇండోర్ లో నిర్వహించిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. మోదీ సర్కారుకు వ్యాపారులే ముఖ్యమని విమర్శించారు. బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అవలంబి స్తోందని అన్నారు. స్వాతంత్రోద్యమాన్ని అవమానపర్చేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. అమిత్ షా సాక్షాత్తూ పార్లమెంటులోనే అంబేద్కర్ ను అవమాన పర్చారని అన్నారు. దేశంలో 90శాతం మందికి చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కడం లేదని, జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. రిజర్వేషన్లలో ముఖ్యంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలను లూటీ చేస్తోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ సందర్భంగా భాజపా , ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో స్వాతంత్ర్యం పూర్వం నాటి పరిస్థితులను కోరుకుంటున్నాయని ఆరోపించారు. ప్రజలను మరోసారి బానిసలుగా మారుస్తున్నారని ఆరోపణలు చేశారు. 'ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రాజ్యాంగంపై దాడికి పాల్పడుతున్నారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నుంచి కాంగ్రెస్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోంది. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నాటి పరిస్థితులను భాజపా, ఆర్ఎస్ఎస్ మళ్లీ కోరుకుంటున్నాయి. దళితులు, వెనుకబడిన వర్గాలు, ఆదివాసీలు, పేదలను మరోసారి బానిసలుగా మారుస్తున్నాయి. రాజ్యాంగం మారిన రోజు ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ దేశ విద్యా వ్యవస్థ గురించి ప్రస్తావించారు. 'ప్రైవేటు వ్యవస్థలో విద్య, వైద్య రంగాల యాజమాన్యం ఎవరి చేతిలో ఉంది..? మన భారత విద్యా రంగం స్టాంపులు, సర్టిఫికేట్ల వ్యవస్థగా మారింది. సర్టిఫికేట్లు వస్తే.. ఉద్యోగాలు వస్తాయని కోట్లాది మంది ప్రజలు భావిస్తున్నారు. ఇదంతా పచ్చి అబద్ధం. అలా చేస్తే మీ పిల్లలు దేశంలో ఎలాంటి ఉపాధి పొందలేరు. ఈ బిలియనీర్లు దేశ ఉపాధి వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, ఆర్ఎస్ఎస్ నేతలపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విరుచుకుపడ్డారు. 'ప్రస్తుతం హస్తం పార్టీని తప్పుపడుతున్న ఆర్ఎస్ఎస్ నేతలు స్వాతంత్ర్యం కోసం ఎటువంటి పోరాటం కూడా చేయలేదు. పేదరికం, నిరుద్యోగం నుంచి ప్రజలు విముక్తి పొందాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# హుస్సేన్ సాగర్ ఘటనలో ఆచూకీలేని యువకుడు

## పోలీసుల గాలింపులో కానరాని ఆనవాళ్లు

హైదరాబాద్ :హుస్సేన్‌సాగర్ లో రాత్రి జరిగిన అగ్ని ప్రమాదం ఘటనలో ఓ యువకుడి ఆచూకీ తెలియడంలేదు. అగ్ని ప్రమాదంలో రెండు బోట్లు దగ్ధమవగా ఒక్క బోటులో ఫ్రండ్స్‌తో వెళ్లిన అజయ్ (21) అనే యువకుడు కనిపించడం లేదు. అజయ్‌తోపాటు వెళ్లిన ఫ్రండ్స్ మాత్రం సురక్షితంగా బయటపడ్డారు. అజయ్ ఏ ఆస్పత్రిలోనూ లేదని పోలీసులు చెబుతుండడంతో అతని కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. అజయ్ ఫ్రండ్స్ నుంచి లేక్ పోలీస్ స్టేషన్ పోలీసులు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ క్రమంలో లేక పోలీసులు పడవలతో సాగరన్ చుట్టే గాలించినా ఫలితం లేకుండా పోయింది. కాగా భరతమాత పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద 'భరతమాత మహా హారతి' కార్యక్రమం నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా అపశ్రుతి చోటుచేసుకుంది. రెండు బోట్లలో బాణసంచా పేల్చడానికి కొందరు యువకులు రెండు బోట్లలో హుస్సేన్‌సాగర్ మధ్యలోకి వెళ్లారు. బాణసంచా కాలుస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి అగ్నిప్రమాదం సంభవించింది. నిప్పురవ్వలు తిరిగి అవే బోట్లలో ఉంచిన బాణసంచాపై పడటంతో బోట్లకు మంటలు వ్యాపించాయి. దీంతో రెండు బోట్లు దగ్ధం కాగా.. అందులో ఉన్నవారు స్వల్పగాయాలతో సురక్షితంగా బయట పడ్డారు. వారిలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నాగారానికి చెందిన అజయ్ తన కొలిగ్స్‌తో కలిసి హుస్సేన్‌సాగర్‌కు వచ్చాడు. అయితే బోట్స్‌లో అజయ్ ఉన్నట్లు ఫ్రండ్స్ చెబుతున్నారు. బోట్‌లో అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అందులో ఉన్నవారు అందరూ నీటిలోకి దూకారు. అదే సమయంలో అజయ్‌తోపాటు అతని స్నేహితులు ఉన్నారు. వారు సురక్షితంగా బయటపడ్డారు. అయితే అజయ్ ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో అతని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అజయ్ ఎక్కడా ఏ ఆస్పత్రిలో జాయిన్ కాలేదని.. ఇదే విషయాన్ని పోలీసులు కూడా స్పష్టం చేశారు. అజయ్ అనే పేరుతో ఎవరూ ఆస్పత్రిలో జాయిన్ కాలేదని, క్షతగాత్రుల వివరాల్లో అజయ్ పేరు లేదని పోలీసులు తెలిపారు. దీంతో అజయ్ ఏమయ్యాడనే ఆందోళన కుటుంబసభ్యుల్లో నెలకొంది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆదివారం రాత్రి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన 'భరతమాత మహా హారతి' కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అయితే కార్యక్రమం పూర్తయ్యాక పీపుల్స్ ఎ÷-లాజా సమీపంలో వేదిక వెనుక భాగంలో బాణసంచా కాల్చేందుకు పర్యాటక శాఖకు చెందిన రెండు బోట్లలో సామగ్రిని హుస్సేన్‌సాగర్ మధ్యలోకి తీసుకెళ్లారు. బోటులో డ్రైవర్, వాల్టర్, సిబ్బంది, బాణసంచా కాల్చే ఐదుగురు నిపుణులతోపాటు 15 మంది బీజేపీ కార్యకర్తలు ఉన్నారు. అయితే బాణసంచా కాల్చే క్రమంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో బోట్లలో ఉన్న కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు నీళ్లలోకి దూకారు. రంగంలోకి దిగిన అధికారులు.. జెట్టీలో మంటలను అదుపులోకి తెచ్చే పరికరాలు లేకపోవడంతో వారిని స్పీడ్‌బోట్‌లో బయటకు తీసుకువచ్చారు. అయితే ప్రమాదంలో బాణసంచా కాల్చే నిపుణుడు గణపతి (22)కి తీవ్ర గాయాలయ్యాయి. ఇతనితోపాటు





ప్రమాదంలో గాయపడిన చింతల కృష్ణ (47), కరీంనగర్‌కు చెందిన బీటెక్ విద్యార్థి సాయిచంద్‌ను సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గణపతి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కాగా, సీతాఫల్‌మండికి చెందిన బీజేపీ కార్యకర్తలు సునీల్, ప్రణీత్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, కాలిపోయిన లూంబిని బోట్ విలువ రూ.12 లక్షలు ఉంటుందని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## కుంభమేళాలో స్నానం చేసినా పాపం పోదు

### మోడీ, అమిత్ షాలు ఖచ్చితంగా నరకానికే పోతారు

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** మహాకుంభమేళా సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గంగా నదిలో మునిగితే కచ్చితంగా నరకానికే వెళ్తారు అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నేడు అమిత్ షా మహాకుంభమేళాలో పవిత్ర స్నానాలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన మహాకుంభమేళాకు ప్రధాని మోడీ రానున్నారు. ఈ సందర్భంగా ఖర్గే సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'గంగానదిలో స్నానం చేయడం వల్ల పేదరికం పోతుందా? అది ఆహారాన్ని అందిస్తుందా? నేను ఎవరి విశ్వాసాన్ని దెబ్బతీయాలని అనుకోవడం లేదు. నా మాటలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే నేను క్షమాపణలు కోరుతున్నాను. కానీ పిల్లలు ఆకలితో చనిపోతున్నప్పుడు, పాఠశాలకు వెళ్లలేకపోతున్నప్పుడు, కార్మికులకు జీతం అందనప్పుడు, బిజెపి నేతలు గంగలో స్నానం చేయడానికి పోటీపడుతున్నారు. వారు టీవీల్లో పబ్లిసిటీ కోసమే ఇదంతా చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల నుండి దేశం ప్రయోజనం పొందదు. ప్రధాని మోడీ, అమిత్‌షా ఎన్నో తప్పులు చేశారు. అలాంటి వ్యక్తులు కుంభమేళాలో స్నానం చేస్తే విముక్తి రాదు. వారు కచ్చితంగా నరకానికి వెళ్తారు' అంటూ వ్యాఖ్యానించారు. ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి నేతలు కౌంటరిస్తున్నారు. ఖర్గే సనాతన ధర్మంపై దాడి చేశారని బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా అన్నారు. ఖర్గే వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, దీనిపై కాంగ్రెస్ పార్టీ వివరణ ఇవ్వాలని ఆయన అన్నారు.

## గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా కృషి చేస్తున్నాం

### రహదారులు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**ఏలూరు:** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు లక్ష్యంగా పని చేస్తున్నామని ఏపీ రోడ్డు రహదారులు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు . దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలంలో బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. పెరికీడు వంతెన వద్ద చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. పెరికీడు పెదపాడు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్‌తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... 53 వేల కిలోమీటర్ల ఔఆః రోడ్లు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. 65శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. 2014-2019 మధ్య లో మాత్రమే రహదారుల నిర్మాణం జరిగాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో రూ.7334 కోట్లు మాత్రమే పనులు జరిగాయని చెప్పారు. రాష్ట్రంలో రూ. 1061కోట్ల మరమ్మతుల పనులు చేపట్టామన్నారు.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 65 శాతం రహదారి నిర్మాణ పనులు పూర్తి అయ్యా యని చెప్పారు. ఇప్పటి వరకు 12,200 కిలోమీటర్లు పూర్తి చేశామని తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ కూడా చేసి పనులు చేస్తున్నామన్నారు. గతంలో మన రోడ్లను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పరిశీలించి వాళ్ల రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి ప్రయత్నాలు చేసే వారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయంలో మన రోడ్లపై పక్క రాష్టాల నాయకులు జోకులు కూడా వేశారని చెప్పారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా రూ.3014 కోట్లతో పనులు చేస్తున్నామన్నారు. ఒక్క ఏలూరు జిల్లాకే రూ. 94 కోట్లు కేటాయించామని తెలిపారు. ఔఆః రోడ్లు పనులను వచ్చేనెల చివరి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు చేస్తామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# బ్రిటిష్ పాలకులపై గర్జించిన పంజాబ్ కేసరి



లాలా లజపతిరాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయి. ఆనాటి భారతీయులను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. ఆయన పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు కావడానికి ప్రేరణ కలిగించింది. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవునిగా లాలాజీ పూజలు అందుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. 'నేను మరణించవచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవిస్తారు' అని ప్రకటించారు. లాలా మాట నిజం అయింది. అయన మరణానంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దర్శకుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. స్వదేశీ ఉద్యమం, ఆర్య సమాజాన్ని, అతివాద రాజకీయాలను సమన్వయ పరచిన భారత జాతీయ అగ్ర నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరు. ఒకే భావాలు కలిగిన స్వాతంత్ర్య సమర యోధులైన లాలా లజపత్ రాయ్, బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్ లను "లాల్ బాల్ పాల్" అని పిలిచే వారు. లాలా లజపత్ రాయ్ (జనవరి 28, 1865 - నవంబరు17, 1928) పంజాబ్ రాష్టం మోఘా జిల్లా ధుడీకె గ్రామంలో జన్మించారు. భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరిగా చిరస్థాయిగా నిలిచి పోయారు. ఆయన "పంజాబ్ కేసరి" బిరుదాంచితులు అయినారు. అయన పంజాబ్ నేషనల్ బ్యాంకు, మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకుడు. లాహెూర్‌లో న్యాయవిద్య అభ్యసిస్తున్నప్పుడు స్వాతంత్ర్యోద్యమం వైపు దృష్టి సారించారు. అదే సమయంలో స్వామి దయానంద సరస్వతి భావాలవైపు మొగ్గు చూపారు. 1877లో లాగోర్ ఆర్యసమాజ్ సభ్యుడిగా ఉంటూనే ఆర్య గెజిట్‌కు సంపాదకత్వం వహించారు. 1888, 1889 లలో జరిగిన జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాలలో ఆయన ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆ తర్వాత 1892లో హైకోర్టులో న్యాయవాదిగా లాహెూర్ కు వెళ్లారు. 1885వ సంవత్సరంలో ఒక ప్రభుత్వ కళాశాల నుండి రెండవ తరగతి న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణులై హిస్సార్ లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. ఆ తర్వాత 1892లో లాహెూర్ కు మకాం మార్చారు. భారత జాతీయ కాంగ్రెస్ లోని ప్రముఖ నాయకులలో లాలా లజపతిరాయ్ ఒకరిగా గుర్తింపు పొందారు. 'స్వేచ్ఛ అనేది అభ్యర్థించడం నుంచి రాదు, కానీ అది పోరాడాలి' అనే బాల గంగాధర్ తిలక్, బిపిన్ చంద్ర పాల్ ల అభిప్రాయాలతో ఆయన ఏకీభవించారు. అలా భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి 1920లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షులుగా ఎన్నికైనారు. 1921లో "సర్వెంట్స్ ఆఫ్ పీపుల్స్ సొసైటి" పేరుతో స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. జాతీయోద్యమంలో "పంజాబ్ కేసరి"గా పేరు పొందారు. "ఆర్య సమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి" అంటుండే వారు ఆయన. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో లాలా కూడా పాల్గొన్నారని, ఆయనతో పాటు సురేంద్ర నాథ్ బెనర్జీ, బిపిన్ చంద్ర పాల్, అరవింద్ ఘోష్ లతో కలిసి బెంగాల్ తదితర ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేసి స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేశారని చరిత్ర చేపుతున్నది. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఆయన తన పూర్తి శక్తిని వినియోగించారు. చివరికి న్యాయవాద వృత్తిని కూడా వదులు కున్నారు. సైమన్ కమిషన్ లో భారతీయ ప్రతినిధి ఎవరూ లేని అంశం భారతీయుల ఆగ్రహానికి ఆజ్యం పోయగా, ఆ తర్వాత దేశ వ్యాప్తంగా నిరసనలు మొదలైన నేపథ్యంలో లాలా లజపతిరాయ్ నిరసనలో ముందున్నారు. పోలీసు సూపరింటిండెంట్ జేమ్స్ ఎ. స్కాట్ కవాతును ఆపడానికి లాఠీచార్జి చేయాలని ఆదేశించారు. జేమ్స్ స్కాట్ బ్రిటిష్ పోలీసు ఉన్నతాధికారి విచక్షణ రహితంగా కసిగా, ఆవేశంగా లాఠీ దెబ్బలతో ఛాతీపై కొట్టాడు. 'ఇవాళ నా గుండెల మీద పడిన లాఠీ దెబ్బలు బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకి చివరిగా కొట్టిన మేకులవుతాయి.' అని ఆ సందర్భంగా లజపతి రాయ్ అన్న మాటలు. "అమాయక పౌరుల మీద దాడులకు దిగే ప్రభుత్వానికి నాగరిక ప్రభుత్వమని చెప్పుకునే హక్కు లేదు. అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవు!' అంటూ గర్జింపుతో స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పంజాబ్ సింహమంటూ కీర్తి పొందిన లాలా లజపతిరాయ్ ఒక సందర్భంలో అన్నమాటలివి. ఆ మాటలు ఆయన కన్నుమూసిన రెండు దశాబ్దాలకు నిజమైనాయి. ఈ సంఘటనలో లజపతి రాయ్ తీవ్రంగా గాయపడి 1928 నవంబర్ 17న గుండె పోటుతో మరణించారు.

# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

బాల సాహిత్య రచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావిం చ బడతారు గిడుగు వెంకట సీతాపతి. 1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రి యలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది. సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావ హారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంప తులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్ట భద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషా నుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలన చిత్రాల్లోను మరియు కొన్ని నాటకా ల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలు వడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితు లయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాం ధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహిం చారు. ఆయన రచనల్లో ముఖ్య మైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కా రం లభించింది. ఆయనను ఆంధ్ర విశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది.సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురితమయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసు లో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులైనప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాల యాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చా రు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తిమాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమా లలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.